RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -216 పేజీలు - 08 వెల - 04/- గురువారం 5 జూన్ 2025

# అధికారులకు కొత్త టార్గెట్



ఆగస్టు 15 కల్లా 15 లక్షల 'బంగారు కుటుంబాలను' మార్గదర్శులు దత్తత తీసుకోవాలని లక్ష్యం

'మార్గదర్శి' నమోదు, దత్తత ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశం

ఇప్పటివరకు 70 వేలకు పైగా కుటుంబాలకు 'మార్గదర్శుల' ద్వారా సహాయం

అమరావతి, **జూన్ 4 ఆంధ్ర ప్రగతి:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 (ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు-పంచాయతీ) కార్యక్రమంలో భాగంగా, ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి 15 లక్షల 'బంగారు కుటుంబాలను' మార్గదర్శులు దత్తత తీసుకునేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు.

మిగతా 2లో

# రాజధానిలో క్వాంటం వ్యాలీ



## కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు

ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండగా ముందుకు

బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన

15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా

సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.

248మంది కానిస్టేబళ్ల ప్రమోషన్లకు ఓకే

పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు

వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం



అమరావతి, **జూన్ 4 ఆంధ్ర ప్రగతి:** ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు.

మిగతా 2లో

# జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా 'యువగళం'..

డిప్యూటీ సీఎం పవన్ ప్రశంస

రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన 'యువగళం' పాదయాత్ర

ఈ పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని పవన్, ఇతర మంత్రులకు అందజేసిన లోకేశ్

యువగళం పుస్తకంపై డిప్యూటీ సీఎం ప్రశంసల జల్లు



2లో



# రాజోలిలో ఇథనాల్ చిచ్చు

- రాజోలిలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై రైతుల తీవ్ర ఆగ్రహం
- పెద్ద ధన్వాడ వద్ద ఉద్రిక్తత, భారీగా పోలీసుల మోహరింపు
- ఫ్యాక్టరీ నిర్మాణానికి కంపెనీ యత్నం, రైతుల అడ్డుపాటు
- నిర్మాణ స్థలంలో టెంట్లు పీకేసి, సామగ్రి ధ్వంసం చేసిన ఆందోళనకారులు
- పనిచేయడానికి వచ్చిన కూలీలను రాళ్లతో తరిమికొట్టిన రైతులు
- పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసుల యత్నం

2లో

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సర్కార్ సానుకూలం



ఉద్యోగ సంఘాల నేతలతో జరిగిన సమావేశంలో స్పష్టంచేసిన సబ్ కమిటీ


ఉద్యోగుల మస్యలపైత్రీమెన్ కమిటీ ఇచ్చిననివేదికను అధ్యయనం

: డిప్యూటీసిఎంభట్టి స్పష్టీకరణ

హైదరాబాద్ : **జూన్ 4 ఆంధ్ర ప్రగతి:** ఉద్యోగుల సమస్యలపై గురువారం కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని, దీనిపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి కేబినెట్‌కు నివేదించి పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం

మిగతా 2లో

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



: తేదీలు ఖరారు చేసిన కేంద్రం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలు ఖరారు

జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు సమావేశాలు

పహల్గామ్ దాడి, ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు విపక్షాల డిమాండ్

ప్రత్యేక భేటీకి ప్రధానికి విపక్ష ఎంపీల లేఖ

**జూన్ 4 ఆంధ్ర ప్రగతి:** కీలక బిల్లులు, జాతీయ భద్రత అంశాలపై చర్చకు అవకాశం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మొత్తం 23 రోజుల పాటు సాగే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు,

మిగతా 2లో



# విజయోత్సవంలో విషాదం

- ఐపీఎల్ విజేత ఆర్‌సీబీ అభినందన సభలో ఘటన
- విషాదాన్ని ఊహించలేదు : కర్నాటక సీఎం సిద్దరామయ్య
- ప్రధాని మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ సహా పలువురి విచారం
- స్టేడియం కెపాసిటీ 30వేలు, వచ్చింది రెండు లక్షల మందికి పైనే
- ఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా

## బెంగళూరులో చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట

## 11మంది మృతి.. 47మందికి గాయాలు



బెంగళూరు **జూన్ 4 ఆంధ్ర ప్రగతి:** విజయోత్సవ సభ కాస్తా విషాదంగా మారింది. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మంగళవారం జరిగిన ఐపీఎల్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) విజయం సాధించిన నేపథ్యంలో ఆ బృందాన్ని సన్మానించడానికి కర్నాటకలోని బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ సన్మాన కార్యక్రమానికి వచ్చే తమ అభిమాన ఆటగాళ్లను చూసేందుకు వేలాదిగా అభిమానులు, ప్రజలు స్టేడియానికి పోటెత్తారు. స్టేడియం గేట్లు తెరవగానే ఒక్కసారిగా లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు. దీంతో తోపులాట మొదలైంది. జనాన్ని అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జి కూడా చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ విషాద ఘటనలో ఆరేండ్ల బాలికతో సహా 11మంది మృతి చెందగా, 47మంది గాయపడ్డారని అధికారులు చెప్పారు.

మిగతా 2లో

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మొత్తం 23 రోజుల పాటు సాగే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు, జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతుల వంటి అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది.ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, అనంతరం భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వ్యవహారాలపై పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చర్చించాలని విపక్షాలు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, వర్షాకాల సమావేశాల్లో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉందని సమాచారం.పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన పరిణామాలు, ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రభుత్వ పెద్దలు మౌనం వహిస్తున్నారని, దీనిపై ప్రజల్లో అనేక ప్రశ్నలున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ 16 ప్రతిపక్ష పార్టీలకు చెందిన 200 మందికి పైగా లోక్ సభ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడం, ట్రంప్ మధ్యవర్తిత్వంపై విపక్షాలు కేంద్రాన్ని నిలదీస్తున్నాయి. ఈ సమావేశాల్లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చే అవకాశం ఉంది.

# జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా 'యువగళం'..

### డిప్యూటీ సీఎం పవన్ ప్రశంస



అమరావతి, **జూన్ 4 ఆంధ్ర ప్రభ:** రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేశ్... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందజేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో పుస్తక ప్రతిని పవన్ తో పాటు, ఇతర మంత్రులకు లోకేశ్ అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృత మైందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్లకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. ఈ రోజుకి అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదని తెలిపారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా యువనేత లోకేశ్... పవన్ కల్యాణ్‌తో పంచుకున్నారు.

# రాజోలిలో ఇథనాల్ చిచ్చు

- రాజోలిలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై రైతుల తీవ్ర ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమ ఏర్పాటు వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న రైతులు బుధవారం ఆందోళనను ఉధృతం చేసి, నిర్మాణ ప్రాంతంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసానికి పాల్పడ్డారు.. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది.పెద్ద ధన్వాడ వద్ద గాయత్రి కంపెనీ ఇథనాల్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ పరిశ్రమ ఏర్పాటును స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దాదాపు 12 గ్రామాల ప్రజలు ఈ ఆందోళనలో పాలుపంచుకుంటున్నారు. మంగళవారం కంపెనీ ప్రతినిధులు పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కూలీలను తీసుకురావడంతో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది.

ఈ నేపథ్యంలో, బుధవారం ఉదయం పెద్ద ఎత్తున రైతులు, మహిళలు పరిశ్రమ ఏర్పాటు చేయతలపెట్టిన ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసుల బందోబస్తు ఉన్నప్పటికీ, ఆందోళనకారులు నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను పీకివేశారు. అక్కడున్న సామగ్రిని ధ్వంసం చేశారు. పనులు చేసేందుకు వచ్చిన కూలీలను రాళ్లతో తరిమికొట్టడంతో వారు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ ఘటనతో పెద్ద ధన్వాడలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతులను శాంతింపజేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. అయినప్పటికీ, రైతులు తమ ఆందోళన విరమించేది లేదని, పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేస్తుండటంతో ఉద్రిక్తత కొనసాగుతోంది.

# అధికారులకు కొత్తటార్గెట్

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు అనుగుణంగా 'మార్గదర్శి' నమోదు ప్రక్రియను, దత్తత కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణల అనంతరం వచ్చిన పీపీపీ (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) తరహాలోనే ఇప్పుడు పీ4 విధానాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.నేడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో జీరో పావర్టీ పీ4 కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ పేరును 'స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్'గా మార్చాలని సూచించారు. అమరావతి రాజధాని నిర్మాణంలో భూసేకరణ ప్రక్రియ పీ4 విధానానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాజధాని కోసం భూములిచ్చిన 29 వేల మంది రైతులను భాగస్వాములను చేసి, వారికి సంపద సృష్టించామని గుర్తుచేశారు. ఇదే స్ఫూర్తితో ప్రతి బంగారు కుటుంబాన్ని ఒక మార్గదర్శి దత్తత తీసుకుని, వారి అభివృద్ధికి పాటుపడేలా చూడాలని అన్నారు. పీ4 కార్యక్రమ పురోగతిని ప్రతి 10 రోజులకు ఒకసారి స్వయంగా సమీక్షిస్తానని చంద్రబాబు వెల్లడించారు. అనంతరం అధికారులు రూపొందించిన పీ4 లోగో నమూనాలను ఆయన పరిశీలించారు.పీ4 కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు మిలాప్, ప్రాజెక్ట్ డీప్, రంగ్ దే, భార్గో వంటి పలు సంస్థలు భాగస్వాములుగా సహకారం అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయని అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 19,15,771 కుటుంబాలను 'బంగారు కుటుంబాలు'గా గుర్తించగా, వీరిలో 70,272 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు. దత్తత తీసుకున్న కుటుంబాలలో అత్యధికంగా 26,340 బీసీ కుటుంబాలు, 14,024 ఎస్సీ కుటుంబాలు, 13,115 ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని అధికారులు సమావేశంలో పేర్కొన్నారు.

# రాజధానిలో క్వాంటం వ్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మంత్రులందరం అభినందనలు తెలిపామని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వివరించారు.. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు సిఎం తెలిపారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్‌లకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగు తోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా



సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడి పోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు. ఇకపోతే సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం ఇచ్చింది.

గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం అభించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చారు. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పలు సంస్థలకు భూకేటాయింపులు, హోమ్ శాఖ కు భూ కేటాయింపులు రాయితీల కల్పన పై మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నింబధనల సవరణలకు ఆమోదం లభించింది.. ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబిలిష్ మెంట్ బిల్లు 2025 చట్టంలో నింబధనల సవరణలకు ఆమోదముద్ర పడిందన్నారు.. విశాఖపట్నంలో యాత్రి నివాస్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఇచ్చిన నిధులకు సంబంధించి ర్యాటి ఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. క్వామ్ టమ్ వ్యాలీకి సంబంధించి స్కూళ్ళు దగ్గర నుంచి యూనివర్సిటీల వరకు ఇన్వాల్వ్ అయ్యేలా చూడడంతో పాటు- 50 ఎకరాల కేటాయిస్తు నిర్మయం తీసుకున్నామని పార్థసారథి వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం మాస్ ర్యాలీలు చేయాలి.. అందరూ పాల్గొనేలా చర్యలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించామని అన్నారు. తెలుగు సినిమా సెలెబ్రిటీలు కూడా యోగలో పాల్గొనేందుకు పర్యాటక శాఖా మంత్రి చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి తెలిపారు.. మరోవైపు, ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి ముగ్గురుమంత్రులు హాజరు కాలేక పోయారు.

దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.. రవాణా శాఖా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి.. పెట్టు-బడులు మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి హాజరుకాలేదు.. దీనిపై ముందుగానే సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్టుగా తెలుస్తోంది..

# విజయోత్సవంలో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

కాగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భయపడుతున్నారు.తొక్కిసలాట జరిగిన ప్రాంతం వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. చెప్పులు చెల్లాచెదురుగా పడివున్నాయి. తొలుత విధానసౌధలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్‌లు క్రీడాకారుల బృందాన్ని సన్మానించారు. అక్కడి నుంచి వారు స్టేడియానికి రావాల్సి ఉంది. ఈలోగానే ఈ విషాదం సంభవించింది. తొక్కిసలాట కారణంగా క్రీడాకారుల సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. స్టేడియంవైపు వెళ్ళే మెట్రోలు, ఇతర వాహనాలను కూడా ఆపేశారు.

ఈ విషాదాన్ని ఊహించలేదు : సీఎం సిద్ధరామయ్య

**రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా**

ఇంతటి విజయోత్సవ సమయంలో ఇలాంటి విషాదాన్ని అస్సలు ఊహించలేదని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. విధానసౌధ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అంచనాలకు మించి జనాలు స్టేడియానికి పోటెత్తారని అన్నారు. విధానసౌధకు వెలుపల దాదాపు లక్ష మంది ఆర్‌సీబీ ఫ్యాన్స్ గుమిగూడారని తెలిపారు. కానీ అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగలేదన్నారు. "చిన్నస్వామి స్టేడియంలో దాదాపుగా 30వేలమంది పడతారు, కానీ గేట్ల వద్ద దాదాపు రెండు మూడు లక్షలమంది ఉన్నారు. తోపులాట ఉంటుందని ఊహించాం. రాత్రే ఫైనల్ మ్యాచ్ జరిగింది, ఉదయానికి మేం సన్నద్ధం కావాల్సి వచ్చింది. కాకపోతే ఇంత జనాన్ని ఊహించలేదు" అని ముఖ్యమంత్రి చెప్పారు. అయినా చేయగలిగినంతవరకూ ఏర్పాట్లు చేశామన్నారు. మృతి చెందిన వారిలో ఎక్కువమంది యువతేనని ఆయన విచారం వ్యక్తం చేశారు.

**బీజేపీ రాజకీయాలు చేస్తోంది**

ఈ ఘటన విషయంలో బీజేపీ తీరును సిద్ధరామయ్య తప్పుబట్టారు. అనూహ్యంగా వచ్చిన జనం కారణంగా ఈ సంఘటన జరిగినా.. ప్రతిపక్ష బీజేపీ దీనిపై రాజకీయాలు చేస్తోందనీ, కానీ తాను అలా చేయాలనుకోవడం లేదని సీఎం అన్నారు. భద్రతా యంత్రాంగం వైఫల్యమా లేక మరేదైనా ఉందా అనే విషయం తేల్చుకునేందుకు మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించినట్టు చెప్పారు. 15రోజుల్లో నివేదిక వస్తుందని ఆయన అన్నారు. ఈ



తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి ఉచిత చికిత్సనందిస్తామని తెలిపింది.

పోలీసులను నిందించొద్దు : డిప్యూటీ సీఎం

తొక్కిలాటపై పోలీసులను తప్పు పట్టవద్దని డిప్యూటీ సీఎం డి.కె శివకుమార్ అన్నారు. "పరిస్థితిని చూసి దానికి తగినట్టుగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. ప్రణాళికలను కూడా మార్చాం. చేయగలిగినదంతా చేశాం. అయినా, ఆ జనాన్ని నియంత్రించడం ఎవరి వల్లా కాలేదు. ఇందుకు పోలీసులను నిందించరాదు" అని ఆయన చెప్పారు.

వ్యవధి లేదుమంగళవార రాత్రే ఫైనల్ మ్యాచ్ జరగటం.. ఆ తర్వాత రోజే ఈ వేడుకలను నిర్వహించటంపై అందరిలోనూ ప్రశ్నలను కలగజేస్తున్నాయి. ఈ వేడుకలను తర్వాత నిర్వహించి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదనీ, ఇంత తక్కువ వ్యవధిలో ఎందుకు నిర్వహించారని అంతా అనుకుంటున్నారు. అయితే, ఆర్‌సీబీ తరపున ఆడిన క్రీడాకారుల్లో చాలామంది ఈ రాత్రికే దేశాన్ని వీడాల్సి ఉన్నది. వారికి ఉన్న ఇతర కార్యక్రమాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ సన్మాన సభను ఇంత తక్కువ వ్యవధిలో ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి నసీర్ అహ్మద్ చెప్పారు.

**ప్రధాని, రాహుల్, ఖర్గే ప్రభృతుల ఖండన**

తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద సమయంలో తన మనస్సు బెంగళూరులోనే ఉందన్నారు. కేంద్రరక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రం ఆందోళనను వ్యక్తం చేశారు. మనిషి జీవితం కంటే ఏ వేడుక కూడా ఎక్కువ కాదని



ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. హృదయవిదారకంగా మారిన పరిస్థితుల పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన సాయాన్ని కర్నాటక ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఈ ఘటనపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. గాయపడి, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు పరామర్శించారు. కర్నాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలన్నారు. మాజీ సీఎం, ఎంపీ బసవరాజు బొమ్మై ఈ ఘటనపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. సరైన ప్రణాళిక లేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందనీ, ఇందుకు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి డిమాండ్ చేశారు.

**బాధితులకు రూ. 5లక్షలు**

తొక్కిసలాట ఘటనపై కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్పందించింది. దీనిపై విచారాన్ని వ్యక్తం చేసింది. మరణించినవారి కుటుంబాలకు రూ.5లక్షలు అందచేస్తామని ప్రకటించింది.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సర్కార్ సానుకూలం

(మొదటి పేజీ తరువాయి)

మా ప్రభుత్వం బా ధ్యత, సానుకూలంగా స్పం దించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని ఆయన తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమా ర్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన స మాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు.గత కొన్ని సం వత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయామని, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గు రువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తె లిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభు త్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అం దించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే కేబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే తమ ప్రభుత్వం రాగానే మొదటి తారీకునే జీతాలు చెల్లిస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చామని, విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకుని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని, ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి, ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకుని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై కేబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు.

## మేం ఊహించిన దానికంటే ప్రజలు ఎక్కువగా 'వెన్నుపోటు దినం'లో పాల్గొన్నారు: సజ్జల

అమరావతి, **జూన్ 4 ఆంధ్ర ప్రభ:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తికాకముందే, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని, ఇది ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల ఆగ్రహానికి నిలువెత్తు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సజ్జల నేడు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మేము ఊహించినదానికంటే ఎక్కువగా ప్రజలు 'వెన్నుపోటు దినం'లో పాల్గొన్నారు. ఇది చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టం చేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్న తీరుపై ప్రజలు విసుగెత్తిపోయారు" అని ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా అప్పు చేసిందని, ఈ నిధులు ఏమయ్యాయో, ఏయే వర్గాలకు ప్రయోజనం చేకూరిందో చెప్పలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు."మా 'వెన్నుపోటు దినం' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అసమర్థతను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాం. కష్టాల నుంచి పుట్టిన పార్టీ వైసీపీ. జగన్ నాయకత్వంలో... 15 ఏళ్లలో జరగాల్సిన అభివృద్ధిని కేవలం మూడేళ్లలోనే చేసి చూపించాం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 99 శాతం హామీలను నెరవేర్చాం. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలు ఆపకుండా ప్రజలను ఆదుకున్నాం. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేశాం" అని సజ్జల గత వైసీపీ పాలనను గుర్తుచేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## రేపు ఐ.ఆర్.ఏ జిల్లా కార్యాలయం ప్రారంభం..!

- ముఖ్య అతిథిగా మైనార్టీ,న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డీ ఫరూఖ్
- వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసమే ఐ.ఆర్.ఏ
- ఐ.ఆర్.ఏ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:** నంద్యాల జిల్లా నంద్యాల ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయం శుక్రవారం ప్రారంభం కానున్నట్లు ఐ.ఆర్.ఏ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు.స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజ హితవు కోసం అనునిత్యం పరితపించే వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసమే ఐ.ఆర్.ఏ పనిచేస్తుందన్నారు. శుక్రవారం నంద్యాల మున్సిపల్ ఆఫీసు పక్కన ఐ.ఆర్.ఏ కార్యాలయాన్ని రాష్ట్ర మైనార్టీ,న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డీ ఫరూఖ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ఐ.ఆర్.ఏ కార్యాలయం అనునిత్యం అందుబాటులో ఉంటుందన్నారు. యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్క విలేకరికి ప్రభుత్వ పథకాలు,వృత్తిలో స్వేచ్ఛ కల్పించడమే లక్ష్యమన్నారు.రానున్న రోజుల్లో పాత్రికేయుల సంరక్షణ వారి న్యాయమైన హక్కులను కాపాడేందుకు ఐ.ఆర్.ఏ పనిచేస్తుందని అన్నారు.

## ఆళ్లగడ్డను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియా.

**ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేసిన మహాదేవపురం టిడిపి ఇంచార్జ్ వి.మహేష్.**



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జూన్ 04:** భూమా అఖిల ప్రియా రెడ్డి ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలందరీ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికై సరిగ్గా ఏడాది కావడంతో భూమా అఖిల ప్రియా గారికి శు భాకాంక్షలు తెలిపినట్టు మహాదేవపురం టిడిపి ఇన్చార్జ్ వి.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీల కంటే అంతకు మించి ప్రజలకు సేవ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని తెలుపుతూ అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తనదైన శైలిలో ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ నిరంతరం ప్రజల సేవకై పరితపిస్తూ నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎంతోమంది ఉద్యోగ అవకాశాలు కల్పించి,అలాగే గ్రామాల్లో సిసి రోడ్లు, మంచినీటి సౌకర్యాలు, నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్, అన్నా క్యాంటీన్ ద్వారా నిరంతర అన్నదాన కార్యక్రమం, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఏడాది కాలంలోనే ప్రజలకు అందిస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన భూమా అఖిల ప్రియా కి శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని ఇంకా మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ రాష్ట్రంలోనే ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని ముందంజలో నిలిపేలా కృషి చేయాలని వి. మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు ఆర్. శంకర్, డి. చిన్నా, జిల్లా పరిషత్ స్కూల్ చైర్మన్ షేక్. మాలిభాష. పాల్గొన్నారు.

## రాయితీ సోలార్ రూఫ్ టాప్ సద్వినియోగం చేసుకోండి.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 04** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీపై ఇళ్లపై నిర్మించుకోవడానికి వీలు గా రాయితీ సోలార్ రూఫ్ టాప్ అమలు చేస్తున్నాయని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి మహానంది మండల ప్రజలను కోరారు. మండలంలోని బొల్లవరం తమ్మడపల్లె, బుక్కాపురం తదితర గ్రామాల్లో గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఒక కిలోవాటుకు 120 యూనిట్లు, 2 కిలోవాట్లకు 240 యూనిట్లు, మూడు కిలో వాట్లకు 360 యూనిట్లు సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. 120 యూనిట్లకు ?1000, 240 యూనిట్లకు ?2, 000, 360 యూనిట్లకు ?3, 000 చొప్పున ప్రస్తుతం విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. కానీ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఏడాదికి 8 వేల నుండి దాదాపు 30 వేల రూపాయల వరకు వినియోగించే యూనిట్లను బట్టి ఆదా అవుతుంది అన్నారు. ఈ పథకం వల్ల గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం 75, 000 రాష్ట్ర ప్రభుత్వం 20 వేల రూపాయలు సబ్సిడీ రూపంలో అందజేస్తున్నాయని, మిగతా మొత్తం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం పొందే సౌకర్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఏ ఈ ప్రభాకర్ రెడ్డి గ్రామాల్లో వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు సబ్సిడీ రూపంలో ఈ అవకాశం ప్రభుత్వం కల్పించిందని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం

**కర్నూలు, జూన్ 0 4ఆంధ్ర ప్రగతి**

ఎన్నికల్లో 143 సూపర్ సిక్స్ లాంటి పథకాలు ఇస్తానని చెప్పి%ొ%. అధికారం లోకి వచ్చి సంవత్సరం గడిచినా ఒకటి అమలు చేయలేని అసమర్థ కూటమి ప్రభుత్వమని వైసీపీ కర్నూలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ధ్వజమెత్తా రు. బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతం ఐ నది. నగరం లోని ఎస్ వి కాంప్లెక్స్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ వి మోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ..ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి వర్గం మహిళలు, రైతులు, నిరుద్యోగ యువత, బడుగు బలహీన వర్గాలు ఈ ప్రభుత్వ పాలన వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వాడుకున్న తరువాత మరిచిపోయి, ప్రజల విశ్వాసాన్ని ద్రోహించారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే కాకుండా, సామాజిక సాధికారత, మంచి పాలన, రాష్ట్ర అభివృద్ధిను ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు నడిపింది. ప్రజల అభ్యున్నతికి, సమానత్వానికి, సంక్షేమానికి పునాది వేసిన మన ప్రభుత్వం తరహా పాలనను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టింది.

# నంద్యాలలో వైసీపీ ఆధ్వర్యంలో విజయవంతంగా వెన్నుపోటు దినోత్సవం.!

-భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు.

-ప్రజల గొంతుకగా వైఎస్ఆర్ పార్టీ. --వెన్నుపోటు నాయకుడు చంద్రబాబు నాయుడు.

-కూటమి ప్రభుత్వం మెడలు వంచి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయిస్తాం.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:**

నంద్యాలలో నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన "వెన్నుపోటు దినోత్సవం" భారీ ర్యాలీ కి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి సంవత్సరం అవుతున్న కూడా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం పై నిరసన వ్యక్తం చేస్తూ వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవం గా నంద్యాలలో వైఎస్ఆర్ పార్టీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఇతర ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఉదయానంద రెసిడెన్సి నుండి భారీ ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని అక్కడ జిల్లా జాయింట్ కలెక్టర్ కు నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం వైఎస్ఆర్సిపి నేతలు మీడియాతో మాట్లాడుతూ...

నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరకాలం కావస్తున్న ఎన్నికల సందర్భంగా ప్రజలకు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలలో ఏ ఒక్కటి నేటికీ అమలు చేయలేదని అన్నారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచి అధికారాన్ని చేపట్టారని, అందుకే న్యాయం కోసం ప్రజల పక్షాన ప్రజల గొంతుకగా మారిన వైఎస్ఆర్ పార్టీ నేతలు నేడు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవాన్ని నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్ పార్టీ పోరాటం చేస్తుందని, సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు అంటే మహిళలను, రైతన్నలను, విద్యార్థులను, వ్యాపారస్తులను, నిరుద్యోగులను, ఉద్యోగస్తులను మోసం చేయాడమన్నారు.అన్ని రంగాల వారిని తీవ్ర అసంతృప్తికి గురి చేశారని తెలిపార. తల్లికి వందనం లేదు తండ్రికి ఇంధనం లేదని, ఆడబిడ్డ నిధికి అడ్రస్ లేదని, అన్నదాత సుఖీభవ అంటూ రైతన్నలను కష్టాల్లో ఉంచారని, ఉచిత బస్సు ఊసే లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పేద ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందని, వారి పక్షాన నిలవాల్సిన కూటమి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతున్నదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చే వరకు తమ పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు.

ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా మాట్లాడుతూ... చంద్రబాబు ముఖ్యమంత్రిగా పీఠాన్ని వెన్నుపోటు ద్వారానే ఎక్కారని విమర్శించారు. దివంగత నేత ఎన్టీఆర్ ను వైస్రాయ్ హోటల్లో అవమానపరిచారని, ఆయన కుటుంబ సభ్యులకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత కల్పించకుండా అడ్డుకున్నాడని, కుట్రలు కుయుక్తులతో ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కొనుగోలు చేసి అందలం ఎక్కాడని తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు రాజకీయ జీవితంలో నీతి నిజాయితీగా గెలిచిన దాఖలాలు లేవన్నారు. ప్రజల మేలు కోరే వ్యక్తి చంద్రబాబు కాదని, కేవలం తన స్వలాభం కోసమే రాజకీయాలు చేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాడని విమర్శించారు. వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేశాడని తెలిపారు. వెన్నుపోటు నాయకుడు చంద్రబాబు అని ఎందుకు అన కూడదో చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడు అందలం ఎక్కక ముందు ఒక మాట అందలం ఎక్కాక మరో మాట మాట్లాడడం తన నైజం అన్నారు. ప్రజల పక్షాన ప్రజల కోసం, ప్రజలతో ఉంటామని సూపర్ సిక్స్ పథకాలను అమలు పరిచేవరకు తమ పోరాటాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి పి . నాగి రెడ్డి, రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ అధ్యక్షులు మాబున్నిసా నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్,గంగిశెట్టి శ్రీధర్ నంద్యాల మున్సిపల్ వైస్ ఛైర్మన్ డా,దాల్ మిల్ అమీర్, వైసిపి నంద్యాల జిల్లా ఉపధ్యక్షులుసోమశేఖర్ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి, అనీల్ అమృత రాజ్, జిల్లా అదికార ప్రతినిధి, దేవనగర్ బాష, జిల్లా సెక్రెటరీ, శీలం శివ నాగి రెడ్డి జిల్లా సెక్రెటరీ,రమణ జిల్లా సాంస్కృతిక విభాగం అద్యక్షులు,తిరుపతి జిల్లా ఎస్ సివిభాగంఅద్యక్షులు,రామసుబ్బయ్య జిల్లా లీగల్ సెల్ అద్యక్షులు,కారు రవి కుమార్ జిల్లా క్రిస్టియన్ విభాగం అద్యక్షులు,రసూల్ ఆజాద్ జిల్లా మేదావుల ఫోరం అద్యక్షులు, డా. సుబ్బా రెడ్డి జిల్లా డాక్టర్స్ విభాగం అద్యక్షులు,శెట్టి ప్రభాకర్ నంద్యాల మండల ఎంపీపీ ,ఆర్డర్ సైమన్ గోస్పాడు మండల , డా. శశికళ, వైసీపీ రాష్ట్రా మాజీ మహిళా విభాగం ఉపాధ్యక్షులు,ప్రతాప్ రెడ్డి నంద్యాల లీగల్ సెల్ అద్యక్షులు,శ్రీనివాసులు రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీ,విజయశేఖర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ,రామలింగ రెడ్డి, %ఎఫెజూ% నాయకులు,బాసవేశ్వర రెడ్డి నంద్యాల మండల వైయస్సార్ అద్యక్షులు మరియు గ్రామ సర్పంచులు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ వార్డు ఇన్చార్జిలు వైసిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం ప్రారంభం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 04:**

ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో మూడు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం జూన్ 4 నుండి 6 వరకు నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమాన్ని డిపిఎంయు, ఏపీ సీఎం ఎఫ్ ఆధ్వర్యంలో శిక్షణలో రాష్ట్ర స్థాయి శిక్షకులు, జిల్లా స్థాయి శిక్షకులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.మొదటి రోజు ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ, "ప్రతి గ్రామ రైతు పిఎండిఎస్ పంటను అవలంబించి, ఏ-గ్రేడ్ మరియు ఏటీఎం మోడల్స్ అమలు చేయాలి. దీని ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయి. డివిజన్ స్థాయిలో నిర్వహించే శిక్షణల సమయంలో ప్రకృతి వ్యవసాయ మోడల్స్‌పై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించాలి" అన్నారు.జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజ్ మాట్లాడుతూ, "ఉద్యాన పంటలలోనూ పీఎం డీఎస్ పద్ధతులు అమలు చేయడం ద్వారా రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మరింతగా ఆకర్షించవచ్చు. ఇది జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది" అన్నారు, డిడిఏ చెన్నయ్య ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.

రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విస్తరణ కోసం వ్యవసాయ మరియు అనుబంధ శాఖలన్నీ కలసి ఒక టీమ్ వర్క్ గా పనిచేయాలని పిలుపునిచ్చింది. ఈ శిక్షణ ద్వారా శిక్షకులుగా తయారవుతున్న సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నారు.

తదుపరి కార్యక్రమంగా, జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి జూన్ 12, 13, 14 మరియు 19, 20, 21 తేదీలలో రెండు విడతలుగా డివిజన్ స్థాయి శిక్షణలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

ఈ శిక్షణ సందర్భంగా ఈవీసీ విజయ్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాజశేఖర్, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ డైరెక్టర్లు డిల్లీ రావు గారు, శ్రీనివాసులు గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. వారు ప్రకృతి వ్యవసాయ విధానాలు, ఏటీఎం %ు% ఏ-గ్రేడ్ మోడల్స్, పి ఎం డి ఎస్ %ు% ఆర్డీఎస్, 365 రోజులు పంట కవరేజీ, జీవామృతం తయారీ వంటి కీలక అంశాలపై శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేంద్ర రెడ్డి, అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం, కన్సల్టెంట్ రాజేశ్వర్, ఏ డి ఏ శ్రీమతి సరళమ్మ, ఏవోలు, ఎన్ఎఫ్ఏ ఎస్, జిల్లా స్థాయి శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## విషరహిత ఆహారాన్ని అందించడమే ప్రకృతి రైతుల లక్ష్యం.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:**

నంద్యాల పట్టణం శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం లో ప్రకృతి వ్యవసాయ మరియు దేశవాళీ విత్తన మేల 04 జూన్ 2025 బుధవారం రోజున ఘనంగా జరిగింది సుభాష్ పాలేకర్ ని ఆదర్శంగా తీసుకొని ఎస్ పీ కే వ్యవసాయం చేస్తున్న రైతులు రెండు తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రాంతాల నుండి ఈ కార్యక్రమానికి రావడం విశేషం విషరహిత ఆహారాన్ని అందివ్వడమే తమ లక్ష్యమని కార్యక్రమంలోని ప్రసంగికులు తెలియజేశారు. దేశీయ లేదా నాటు విత్తనాలు గొప్పతనాన్ని తెలియజేసి వాటి ఔషధ గుణాలు మరియు పోషక విలువలు రైతులకు తెలియజేశారు హైబ్రిడ్ మరియు జన్యు మార్పిడి చేసిన విత్తనాలను పండించడం వలన రసాయన ఎరువులు పురుగు మందులు వాడకం మితిమీరి పోయిందని దానివలన మనిషి ఆరోగ్యం మట్టి ఆరోగ్యం పాడవుతుందని కళ్లకు కట్టినట్టు తెలియజేశారు. వ్యవసాయంలో విదేశీ విత్తనాలను వాడుట వలన అదనపు రసాయన ఎరువులు అవసరం లేదని గో ఆధారితంగా పండించుకోవచ్చని పురుగులు తెగులు తక్కువగా ఆశిస్తాయని వాటికి కషాయాలు ఎస్ పీ కే విధానంలో ఖర్చు లేకుండా తయారు చేసుకోవచ్చని తెలియజేశారు. దేశీయ విత్తనాలు మట్టి ఆరోగ్యాన్ని మనిషి ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రకృతిలో జీవసమతుల్యం దెబ్బతినకుండా ఉంటుందని తెలియజేశారు. హరిత విప్లవం రైతులకు నష్టాలను కష్టాలను మిగిల్చాయని మళ్లీ మనం పాత రోజులకు వెళ్లిపోవాలని రైతులు మూకుమ్మడి తీర్మానం చేస్తున్నారు. గోస్పాడు మిల్లెట్స్ ఫెడ్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మురళీ కృష్ణ, బసంపల్లి నాగరాజు,బాల మద్దిలేటి చందూల్ కుమార్ రెడ్డి, సుభాని,శ్రీకాంత్,మురళి పొన్న, మాధవరావు, మణికంఠ తదితరులు ప్రసంగించారు

# పోలీస్ శాఖకు డ్రోన్ కెమేరాలను అందజేసిన కొలిమిగుండ్ల అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం.

## అసాంఘిక ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పటిష్టం చేయనున్న నంద్యాల జిల్లా పోలీసులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 4:** జిల్లా పోలీసుశాఖలో డ్రోన్ వ్యవస్థను బలోపేతం కానుంది. ఇప్పటికే ప్రతి సబ్ డివిజన్ కు డ్రోన్ వినియోగించగల నైపుణ్యం చెందిన పోలీసులను నియమించడంతో పాటు వారికి డ్రోన్ కెమెరాలను ఇచ్చి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా మరిన్ని డ్రోన్ కెమెరాలు పోలీసు శాఖకు అందజేయడంతో నిఘా పటిష్టం చేయనున్నారు.
సామాజిక సేవలో భాగంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నంద్యాల పోలీస్ శాఖకు సుమారు 07 లక్షల విలువగల 04 డ్రోన్ కెమేరాలను పోలీస్ శాఖకు అందజేసిన అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం వారిని,ఒక డ్రోన్ పోలీస్ శాఖకు అందజేసిన ఆర్జీఎం కళాశాల యాజమాన్యం వారిని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించి శాలువాలతో సన్మానించడం జరిగింది. డ్రోన్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం



ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు...దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ తో అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట...అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.అంతేకాకుండా హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలను పసిగట్టడం, డ్రగ్స్ విక్రయం/సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, గ్రామ మరియు పట్టణ శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం%% వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో ఈ డ్రోన్స్ బాగా ఉపయోగపడతాయన్నారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని నిర్మానుష్య ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుంది. నేటి పోలీసు విధులకు టెక్నాలజీతో కూడిన డ్రోన్ల సేవలు తోడైతే నేరాలు నివారించేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ప్రతినిధులు అంజన్ ప్రకాష్ మరియు వంశీకృష్ణలు, ఆర్ జి ఎం కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టి వల్లే గ్లోబల్ డిజిటల్ గా భారత్.

-బ్రిక్స్ దేశాల మధ్య సైబర్ భద్రత బలోపేతం కావాలి.

-బ్రిక్స్ శిఖరాగ్ర మహిళా పార్లమెంట్ ఫోరంకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 04:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టి, నాయకత్వం వల్లే జాతీయ లక్ష్యమే కాకుండా, డిజిటల్ ప్రగతి కి, గ్లోబల్ డిజిటల్ లీడర్ గా భారత్ నిలిచిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బ్రెజిల్ దేశంలోని బ్రెసిలియా నగరం లో జరిగే 11వ బ్రిక్స్ శిఖరాగ్ర సభ పార్లమెంటరీ మహిళా ఫోరంకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సమ్మిళిత వృద్ధి, స్థిరమైన అభివృద్ధి, అంతర్ - పార్లమెంటరీ సహకారాన్ని ప్రోత్సహించడానికి బ్రిక్స్ భాగస్వామ్య దేశాల అధ్యక్ష అధికారులు, పార్లమెంటేరియన్లతో కలిసిన ప్రతినిదుల బృందం సమావేశాలలో పాల్గొనడం, అందులో మహిళా పార్లమెంటరియన్ ప్రతినిధులకు తాను నాయకత్వం వహించడం మధుర జ్ఞాపకం అన్నారు. కనెక్టివిటీ, ప్రపంచ అవసరం, పర్యావరణ భాధ్యత, డిజిటల్ ఎకో సిస్టం బ్రిక్స్ భాగస్వామ్య దేశాల లక్ష్యాలు కావాలని అందులో మహిళా పార్లమెంట్ సభ్యుల భాద్యత పెరగాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.



# రాక్షస పాలన ముగించి ఏడాది గడిచింది.

రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమై కూడా సంవత్సరం అయింది.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:**సుపరిపాలన మొదలై ఏడాది కార్యక్రమాన్ని బుధవారం నంద్యాలలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన పి.ఎ.వీ.కాంప్లేక్స్ నందు గల జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు, సుందర్ ఆధ్వర్యంలో జనసైనికులు,వీర మహిళలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో జనసేనా పార్టీ వీరమహిళలుసంతోషం వ్యక్తం చేస్తు ముగ్గులు వేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాక్షస పాలన ను కొనసాగించిందని కానీ ప్రజలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కు ఆదరించి పట్టం కట్టారు.అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో కు సంబంధించి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటుంది. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరింత మెరుగైన సుపరిపాలను అందించి ప్రజలందరినీ అన్ని విధాల ఆదుకుంటుందని ఈ సందర్భంగా రాచమడుగు తెలిపారు. నిన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెనాలికి వెళ్లి రౌడీలకు మద్దతుగా వారికి సానుభూతి తెలిపేందుకు పోవడం చాలా హేయమైన చర్య అని ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారు.యువకులను ఏ విధంగా మభ్యపెడుతున్నారు అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సంజీవ రాయుడు,రాచమడుగు రాంబాబుజనసైనికులు శివ శేఖర్,రాజు,చిన్నా, పార్టీ వీర మహిళలు రాచమడుగు లక్ష్మీదేవి, జ్యోతి,మల్లేశ్వరి,ఆశాఉషా,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారాల మోత సంక్షేమం కన్నా బాదుడే ఎక్కువ.



**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జూన్ 04:** టిడిపి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సంక్షేమాన్ని ప్రక్కన పెట్టి ప్రజలపై పన్నులు, చార్జీల భారాలు మోపుతుందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, శాఖ కార్యదర్శి ఏ సురేంద్ర లు విమర్శించారు. పట్టణంలోని స్థానిక సుదర్శన వర్మ భవన్ నందు సిపిఎం పార్టీ శాఖ సమావేశం పట్టణ నాయకులు జి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. వారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పరిపాలనలో ప్రజలపై ఒక బాధుడు ఉంటే టిడిపి కూటమి పాలనలో మూడు రకాల బాదుడు ఉందన్నారు . ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని అమలు చేయకపోగా పన్నుల భారాలు మోపి సామాన్యుల నడ్డి విరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుకున్నట్లు ఆస్తి పన్నులు 15 శాతం పెంచితే ఆత్మకూరు పట్టణంలో ప్రజలపై దాదాపు 35 లక్షల నుంచి 50 లక్షలు భారం పడుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు అదనపు భారం మోయాల్సిన వస్తుందన్నారు. రాష్ట్రాన్ని ఆదాని ప్రదేశంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆదాని భజన చేస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు వస్తే ప్రజలు తిరగబడాలని కోరారు. ప్రజలపై బాదుకు స్వస్తి చెప్పి సంక్షేమాన్ని అధికమించేలా పాలన సాగించాలని ప్రజలపై పన్నుల భారాలు వేసేందుకు ప్రయత్నిస్తే సిపిఎం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని వారు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు ఏ. కిరణ్, తుమ్మలూరు శివకుమార్, నూర్ అహ్మద్, హుస్సేన్ భాష,రఫీ,రైట్ బాషా, ఉసెనాలం,శేషయ్య, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# శిరివెళ్ల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

## 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగుల కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించండి.

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల/నంద్యాల, జూన్ 04:** 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రభుత్వ చౌక దుకాణ డీలర్లను ఆదేశించారు. బుధవారం శిరివెళ్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ చౌక దుకాణం, తాసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిరివెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తూ స్టాక్ మేరకు నిల్వలను పరిశీలిస్తూ ఇప్పుడు వరకు ఎంత పంపిణీ చేశారు? ఇంకా పంపిణీ చేయాల్సిన సరకు వివరాలను స్టాక్ రిజిస్టర్ లో పరిశీలించారు. ప్రతి ప్రభుత్వ చౌక దుకాణం వద్ద సమయ వేళలు పేర్కొంటూ అందరికీ కనపడేలా బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీలర్లను కలెక్టర్ ఆదేశించారు.



కార్డుదారులకు నిత్యావసర వస్తువులను పారదర్శకంగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు.తొలుత కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ కాలం చెల్లిన మందులను పంపిణీ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. నెలలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను కూడా పరిశు భ్రతతా చర్యలు పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్లు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో వుండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.



అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాల్సిందిగా తాసిల్దారును కలెక్టర్ ఆదేశించారు. మార్గమధ్యంలో గ్యాస్ డెలివరీ చేసే బాయ్ నుండి బిల్లులను పరిశీలిస్తూ గ్యాస్ ధర కంటే అధికంగా వసూలు చేయడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ మరోసారి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. రేషన్ దుకాణాలు, గ్యాస్ ఏజెన్సీలను తాసిల్దారులు తనిఖీలు చేస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# సిసిఆర్సి కార్డులను కౌలు రైతులకు పంపిణీ చేయండి.

**నిత్యవసర సరుకులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయండి.**

**65 సం.లు పైబడిన వారి ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు పంపిణీ.**

**పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి.**

**బినీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 04:** జిల్లాలోని అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ప్రభుత్వ చౌక దుకాణాల నిత్యవసర సరుకుల పంపిణీ, పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజా అభిప్రాయం), సిసిఆర్సి కార్డులు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై తహశీల్దార్లు, ఆర్డిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏఓ రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. సిసిఆర్సి కార్డుల పంపిణీకి సంబంధించి ఇప్పటి వరకు కేవలం 1606 సిసిఆర్సి కార్డులను మాత్రమే పంపిణీ చేశారన్నారు. పగిడ్యాల, పాణ్యం మండలాల్లో తక్కువ శాతం పంపిణీ చేయడం జరిగిందని... ప్రభుత్వం నిర్దేశించిన 30 వేల సిసిఆర్సి కార్డుల లక్ష్యాన్ని జూన్, జూలై మాసపు చివరిలోగా పంపిణీ




చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల నుండి ప్రభుత్వ చౌక దుకాణల నుండే నిత్యవసర సరుకుల పంపిణీని తాసిల్దార్ లు పరిశీలించాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణల డీలర్లు ప్రతి ఎఫ్పి షాపు వద్ద దుకాణం నెంబరు, సమయ వేళలు పేర్కొంటూ ఉన్న బోర్డులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సరకుల నిల్వల వివరాలతో పాటు సరకుల వివరాలను కూడా బోర్డులో వ్రాసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తహశీల్దార్లను డీలర్లతో సమావేశం నిర్వహించుకొని వారికి అవగాహన కల్పించాలన్నారు. ఉ.8 గంటల నుండి మ.12 గంటల వరకు సా.4 గం.ల నుండి 8 గం.ల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడంతోపాటు మ.12 నుండి సా.4 గం.ల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యవసర వస్తువులు డీలర్లు పంపిణీ చేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు.పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజాభిప్రాయం)కు సంబంధించి ప్రభుత్వ పథకాల పట్ల ప్రజాభిప్రాయాలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. దీపం పథకం క్రింద లబ్ధిదారులకు అందజేసే ఉచిత గ్యాస్ సిలిండర్లకు రసీదులో ఉన్న ధర కంటే ఎక్కువ ధరను గ్యాస్ డెలివరీ బాయ్స్ తీసుకోవడం జరుగుతుందని వాటి వల్ల ప్రజల నుండి మిశ్రమ స్పందన వస్తుందని అందుకు అధిక ధరలు వసూలు చేయకుండా ఉండేలా వాటిపై దృష్టి సారించాలని సంబంధిత గ్యాస్ డెలివరీ ఏజెన్సీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తహశీల్దార్లు, ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పరిష్కరించడంతో పాటు రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సరైన ఎండార్స్మెంట్ ఇచ్చేలా చూడాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నీటి పన్ను వసూలుకు సంబంధించి రైతుల వివరాలను అప్డేట్ చేయడం జరిగిందని, రైతులు నీటి పన్నులు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. సదరు నగదు ద్వారానే కెనాల్స్ నిర్వహణ పనులు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 5 జూన్ 2025

# ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.

**-ఎన్ఎండి ఫయాజ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:**
నంద్యాల పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ ఫంక్షన్ హాల్ నందు నంద్యాల కోఆర్డినేషన్ కమిటి సమావేశం ఉమ్మడి కర్నూలు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి సబిహా పర్వీన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ ఎండి ఫయాజ్ హాజరై మతసామరస్యానికి,శాంతి భద్రతలకు నిలయంగా ఉంటూ,ప్రశాంతమైన వాతావరణంతో వ్యాపార రంగంలో రాష్ట్రంలోనే దూసుకుపోతున్న ముఖ్య పట్టణం మన నంద్యాల అని తెలిపారు.అటువంటి నంద్యాల ప్రజలు తమ పండుగలను ప్రశాంత వాతావరణంలో పరస్పరం ప్రేమ సోధరభావంతో ఒకరికొకరు సహకరించుకుంటూ జరుపుకోవాలనిఈ



సందర్భంగా తెలిపారు.
త్యాగాలకు ప్రతిరూపం బక్రీద్ పండుగ, యావత్తు ముస్లిం సమాజానికి రెండవ అతిపెద్ద పండుగ, అటువంటి బక్రీద్ పండుగ ఈద్ నమాజ్ కొరకు ప్రభుత్వం తరుపున సకల ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా మూడు రోజుల పాటు సాగే బక్రీద్ పండుగలో స్వచ్ఛతను పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా బక్రీద్ శు భాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి మైనారిటీ యువతలో స్వయం ఉపాధిని పెంపొందించేందుకు కోట్లాది రూపాయలను వెచ్చించి సబ్సిడీ రుణాలను అందజేయడం జరుగుతుంది కావున స్వయం ఉపాధితో ముందుకు సాగాలనుకున్న ప్రతి మైనారిటీ సోదరుడు ఈ సబ్సిడీ రుణాలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు మౌలానా అంజద్ భాషా సిద్ధికి గారు, నంద్యాల జిల్లా వక్ఫ్ బోర్డు ఆఫీసర్ ఇమ్రాన్, మజ్జిద్ ఇమాములు, ముస్లిం మరియు హిందూ సంఘాల ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న పర్వీన్..

## అండగా నిలిచిన స్ఫూర్తి సేవా సమితి.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 04:**దనంద్యాల జిల్లా డోన్ పట్టణం కొండపేటలో భర్త, నలుగురు పిల్లలతో జీవించే సాయి కుమారీ జీవితం కన్నీటి సంద్రం. ఇంటికి పెద్ద దిక్కుగా ఉండే అత్త, మామలు, కంటికి రెప్పలా చూసుకునే భర్త కుమ్మరి వినయ్ కుమార్ అనారోగ్యాలతో ఒకే నెలలో మరణించారు. రోజుల వ్యవధిలో ముగ్గురి మరణం ఆ ఇంటిని కన్నీటి సంద్రం చెసింది. కనీసం దిన కర్మలు కూడా చేసుకోలేని ఆ పేద కుటుంబానికి స్ఫూర్తి టీమ్ అండగా నిలిచి దశ దిన కర్మలకు స్ఫూర్తి దాతల సహకారంతో 11000 రూపాయల ఆర్థిక సాయం చెసింది. అదేవిధంగా ఆ నలుగురు చిన్న పిల్లల చదువులకు సాయం చేయాలని స్థానిక లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంని అభ్యర్థించగా లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ పర్వీన్ గారు ఆ నలుగురి పిల్లలను అయిదేళ్ళ పాటు తన స్కూల్లోనే ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా మంచిగా చదివిస్తానని అన్నారు. కష్టాల కడలిలో కొట్టు మిట్టాడుతున్న ఆ పేద కుటుంబానికి అండగా నిలబడిన స్ఫూర్తి టీమ్ కి, పిల్లల చదువులకు నేనున్నాను అంటూ భరోసా కల్పించిన లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంకి సాయి కుమారి కుటుంబం కన్నీటి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ పర్వీన్ , ఎన్టీఆర్ సేవా సమితి ఉపాధ్యక్షుడు సీసంగుంతల రంగారెడ్డి, స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు, సభ్యులు భాస్కర్, చంద్ర, మోహన్ రెడ్డి, హుమయున్, భాస్కర్ నాయుడు, అంజి యాదవ్, గువ్వల కుంట్ల క్రిష్ణ, ఆటో మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో కొనసాగుతున్న డ్రోన్ కెమెరాల నిఘా.

**-చట్ట వ్యతిరేక ,అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ అనే లక్ష్యం.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 04:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పట్టణ కేంద్రంలోని1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల చెరువు కట్ట, బిల్లాపురం రాస్తా, జగజ్జనని నగర్, ఫాతిమా నగర్, చుట్టుప్రక్కల ఉన్న బహిరంగ ప్రదేశాలలో పేకాట స్థావరాలు మరియు నాటు సారాయి తయారీ మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వారిపై డ్రోన్ ద్వారా నిఘా ఉంచడం జరిగింది.అంతేకాక నంద్యాల జిల్లాలోని ఆయా సబ్ డివిజన్ల పోలీస్ అధికారుల సూచనలతో ఆత్మకూరు, నందికొట్కూరు నంద్యాల పట్టణ మరియు శివారు ప్రాంతాలలో సంబంధిత పోలీసు అధికారుల ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాల ద్వారా శివారు ప్రాంతాలు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టణాల సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి ఉంచి నేరాల నియంత్రణే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాల పై డ్రోన్ కెమెరాలతో నిఘా వేశారు.

# బీసీ చైతన్య వేధిక రాష్ట్ర కార్యదర్శి గా నందవరం శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:**
రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో మాత్రమే బీసీల జపం చేస్తూ, అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలను విస్మరిస్తున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పాలన్న లక్ష్యం తో బీసీ చైతన్య వేధిక ఆధ్వర్యంలో, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నాడు విజయవాడ నగరంలోని గాంధీనగర్ లో ఉన్న ప్రెస్ క్లబ్ నందు బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస రావు సారధ్యంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా నుండి బీసీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నందవరం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. అనంతరంజాతీయ అధ్యక్షులు వి. శ్రీనివాసరావు రాష్ట్ర కార్య దర్శిగా ఉత్తర్వుల పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నందవరం శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూ, ఆంద్రప్రదేశ్ రాష్ట్రములో బీసీలు ఎన్నిల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు గుర్తుకు వస్తారని, ఎన్నికల అనంతరం బీసీల పరిస్థితి, అధోగతి గా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్రంలో బీసీలు 65% ఉన్నపటికీ, అగ్రవర్ణాల చేతుల్లో బీసీల భవిష్యత్తు వుందని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా బీసీలు ఏకం కావాలని,రాజ్యాంగంలోని బీసీల హక్కుల పోరాటం చేయడానికి ముందడుగు వేయాలని పిలుపు నిచ్చారు. జాతీయ అధ్యక్షులు వి. శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు అన్నం వెంకటేశ్వర రావు లు నా మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా వంతు భాద్యత గా బీసీ చైతన్య వేధిక ను బలోపేతం చేస్తానని, వారికి ఎల్లప్పుడూ విధేయుడు గా నావంతు బాధ్యతలను నిర్వహిస్తామని తెలిపారు.

# సీఎం చంద్రబాబు పై మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే విమర్శలు

మంత్రాలయం **జూన్ 4 ఆంధ్ర ప్రగతి:**-మంత్రాలయం నియోజకవర్గ మంత్రాలయం లో బుధువారం మంత్రాలయం లో వెన్నుపోటు దినం కార్యక్రమం వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా వైయస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం మంత్రాలయం ఏమ్మెర్వో కు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నాలుగు మండలాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా బాలనాగిరెడ్డి మాట్లాడుతూ 2024లో సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రములో ప్రజలకు ఆశ చూపించు ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది.వచ్చి సంవత్సర%శీ% అయిన కూడా ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు.సూపర్ సిక్స్ తో సహా 143హామీలను తుంగలో తొక్కడని మాట్లాడారు.ఈ కార్యక్రమం లో మంత్రాలయం నియోజకవర్గం నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలు దిక్కులేని వారికి నిత్యవసర సరుకులు అందజేత.





**ఆంధ్ర ప్రగతి దేవనకొండ జూన్ 04:**
దేవనకొండ మండలం తర్నకల్ గ్రామం లో పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు నిర్వహించిన మనం సామాజిక సేవలో కార్యక్రమం దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో దేవనకొండ మండల అధ్యక్షులు ఉప్పర లక్ష్మన్న ఆధ్వర్యంలో..పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సింగనేటి నరసన్న తెర్నకల్లు గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ దేవనకొండ మండలం అధ్యక్షులు ఉప్పర లక్ష్మన్న చేతులమీదుగా పేద అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేశారు.వారు మాట్లాడుతూ మదర్ తెరిసా సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిబాపూలే గాడ్గే బాబా బాబాసాహెబ్ అంబేద్కర్ పేదలు అనాథలు దిక్కులేని వారికి ఎందరో మహానుభావులు సేవ చేస్తూ రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులను విద్య వైద్యం ఉపాధి న్యాయం అధికారం పేదవాడికి అందినప్పుడే దేశంలో పేదరిక నిర్మూలన జరుగుతుందని కోరుకున్న బాబాసాహెబ్ అంబేద్కర్ కలలను సహకారం చేయాలని ఒకరినొకరు ఐక్యత కలిగి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి చేయుతనదించినప్పుడే మనిషి మహనీయులవుతారని తెలిపారు ఎమ్మిగనూరులో ఉన్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ పేద అనాధ బాల బాలికల సంరక్షణ కేంద్రం ద్వారా పిల్లలకు మంచి విద్య ఆహారం అందిస్తూ సింగనేడు నరసన్న ప్రతిభ భారతి చేస్తున్న సేవలను బట్టి అభినందిస్తూన్నామని, తెర్నేకల్ గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ పెద్దలు అభినందించారు. ప్రతి ఒక్కరూ మనం సామాజిక సేవా కార్యక్రమంలో భాగమవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన ఆటో యూనియన్ సభ్యులు యం మహేష్ కె కిరణ్ జి రమేష్ రాజు జి ప్రశాంత్ పూలే అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు మాబు సూరి బహుజన రైతు కూలీ సంఘం ఏసేపు శాంతి రాజు పిలిప్పు ఏసన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టు హెూదా ను..

## "డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్"గా మార్పు చేయడం పట్ల హర్షం వ్యక్తం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:**
హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టు హెూదా పేరును "డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్" గా మార్పు చేస్తూ, జీవో. ఎంఎస్. నెంబర్. 64, తేది: 03-06-20525 ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెల్త్ ఎడ్యుకేటర్స్ సర్వీసెస్ %డ% వెల్ఫేర్ అసోసియేషన్ అమరావతి ద్వారా హర్షం వ్యక్తం చేస్తూ, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డబ్ల్యూ. వెంకటరమణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ చేజర్ల సుధాకర్ రావు, రాష్ట్ర కోశాధికారి - హరి ప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ - జయప్రకాశ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ బేగం, రాష్ట్ర సెక్రటరీ సరోజినీ దేవి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ - అనురాధ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్, లక్ష్మి కుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. జి. ఓ. ఎంఎస్. నెంబర్. 281, మెడికల్ %డ% హెల్త్ డిపార్ట్మెంట్, తేది : 21-07-1998 న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైద్య, ఆరోగ్య శాఖ లో హెల్త్ అసిస్టెంట్స్ గా పని చేస్తూ, ఇన్ సర్వీస్ కోటాలో దేశం లోని 4 ప్రధాన రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సెంట్రల్ యూనివర్సిటీ లలో పోస్టు గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ హెల్త్ ప్రొమోషన్ %డ% ఎడ్యుకేషన్ 1 సం. కోర్సు చదివిన వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జోనల్ స్థాయిలో హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టులు మంజూరు చేయడం జరిగినది. హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టు హెూదా పేరు మార్పు గురించి సుధీర్ఘ పోరాటంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెల్త్ ఎడ్యుకేటర్స్ సర్వీసెస్ %డ% వెల్ఫేర్ అసోసియేషన్ - అమరావతి ద్వారా విన్నవించిన విన్నపములపై సానుకూలంగా స్పందించి, అన్ని విధాలుగా ప్రోత్సహించి, సహాయం చేసిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మరియు భా.జా.పా. రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి



పురంధేశ్వరి , రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ , రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసులుకు రాష్ట్ర అసోసియేషన్ ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేస్తున్నాము. హెల్త్ ఎడ్యుకేటర్స్ కు సంబందించిన పోస్టు హెూదా పేరు మార్పు పైన సానుకూల దృక్పధం తో స్పందించి, సహాయం చేసిన రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణ బాబుకు మరియు రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి కు రాష్ట్ర అసోసియేషన్ ద్వారా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేయడమైనది. హెల్త్ ఎడ్యుకేటర్స్ ధీర్ఘ కాల కల, కోరిక, ఆశయం నెరవేరడానికి అన్ని విధాలుగా సహకరించిన హెల్త్ ఎడ్యుకేటర్స్ సోదర, సోదరీమణులు అందరికి రాష్ట్ర అసోసియేషన్ నాయకత్వం ద్వారా కృతజ్ఞతలు తెలియచేయడమైనది. ప్రభుత్వ ఉత్తర్వులను ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెల్త్ ఎడ్యుకేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డబ్ల్యూ. వెంకటరమణ మరియు జి మల్లికార్జున, డిప్యూటీ డెమో రవీంద్రనాయక్ మరియు హెల్త్ ఎడ్యుకేటర్స్ సరోజ, ప్రతిభ, సరస్వతి నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ని మర్యాదపూర్వకంగా కలిసి జిఓ ప్రతులను అందజేయడం జరిగినది.

# ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వానికి ఏడాది

### రాక్షస పాలనకు చరమగీతంపాడిన రోజు -ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రుల వ్యాఖ్య



అమరావతి **జూన్ 4 ఆంధ్ర ప్రగతి:**
జగన్ రాష్ట్రాన్నిఅప్పుల ఊబిలో ముంచేశారని. ఏడాది క్రితంరాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని పలువురు మంత్రులు అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విధ్వంసకారుడి కబంధ హస్తాల నుంచి రాష్ట్రం విముక్తి పొందిన రోజు ఇది అని పేర్కొన్నారు. ఐదేళ్ల విధ్వంసం, నరకయాతనను ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. అరాచక శక్తులకు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కిపోయిందని తెలిపారు. రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తు తరాల కోసం కృషి చేస్తూ ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని వివరించారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. అప్పుల వల్లే ఎన్నికల్లో ఆయన చతికిలపడ్డారని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆపేసి.. 3 రాజధానుల నాటకమాడారని ఎద్దేవా చేశారు. ఒక్కరే డిసైడ్ చేసే సైకో డ్రామాగా జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. తల్లి, చెల్లిని దూరం పెట్టిన వ్యక్తి.. రాష్ట్రం పట్ల నిజాయతీగా ఉంటారా అని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలు మెచ్చి.. ప్రజలు తెచ్చుకున్న ప్రభుత్వమిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు. ఇవ్వని హామీలూ అమలు చేస్తున్న సంక్షేమ ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను ఏడాదిలోనే తిరిగి నిలబెట్టగలిగామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు
ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. సైకో పాలనతో వెనక్కి వెళ్లిన పరిశ్రమలను తిరిగి రప్పిస్తున్నామన్నారు. ఇప్పటికే 6 లక్షల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. అన్న క్యాంటీ-న్లు ఏర్పాటు- చేసి ప్రజల ఆకలి తీరుస్తున్నట్లు- తెలిపారు. వైకాపా చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించామని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఏడాదిలోనే హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. కూటమి పాలనను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ - ప్రతి ఒక్కరి భాద్యత.

### -సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.

### -జూన్ 5 వ తేది అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం.


పి. మహమ్మద్ రఫీ,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 04:** పర్యావరణ విధ్వంసంపై ఐక్యరాజ్య సమితి 1972 జూన్ 5 న స్టాక్‌హోమ్‌లో 'మానవుడు - పర్యావరణం' అనే అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఆవిర్భావానికి దారి తీసింది. ప్రపంచ స్థాయిలో ఆలోచించు - ప్రాంతీయంగా ఆచరించు అనేది పర్యావరణ పరిరక్షణకు ప్రపంచ దేశాలు ఇచ్చిన నినాదం.జీవకోటి మనుగడకు జీవనాధారమైన పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సామాజిక కార్యకర్త డోన్ పి .మహమ్మద్ రఫి పేర్కొన్నారు.మనుషుల దైనందిన కార్యకలాపాల వలన కాలుష్యాన్ని పలు రకాలుగా వర్గీకరించవచ్చు.వాయుకాలుష్యం, నీటి కాలుష్యం , భూ కాలుష్యం, ధ్వని కాలుష్యం, వ్యర్థ, ఘణ పదార్థాల కాలుష్యం ,రేడియో ధార్మిక కాలుష్యం మొదలగునవి. ఈ కాలుష్యాల వల్ల కార్బన్ డయాక్సైడు, నైట్రోజన్ ఆక్సైడు వంటివి వాతావరణంలో ఉండవలసిన స్థాయిని మించినపుడు కాలుష్యాలుగా మారతాయి. క్రిమి కీటక సంహారకాలు వంటివి మానవుల చర్యల వలన వాతావరణంలోకి ప్రవేశించి ప్రకృతి ని నాశనంచేస్తాయి. మానవాలికి అనారోగ్యాన్ని చేకురుస్తాయని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థల తాజా సర్వే ల ప్రకారం వాతవరణ కాలుష్యం, పారిశుద్ధ్యలేమి వంటి కారణాలతో శ్వాస కోశ వ్యాధులు,డయేరియ, మలేరియ, నిమోనియా వంటి వ్యాధులు వ్యాపిస్తూ చిన్నారులు మృత్యువాత పడుచున్నారని కొన్ని సర్వేల ద్వారా తెలుస్తున్నాయని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. పూర్వం ప్రకృతికి, మనిషికి మధ్య ఆదర్శప్రాయమైన సంబందాలు ఉండేవి. ఈనాడు అలాంటి పరిస్థితి లేదు ప్రకృతిని భూమిని ఉత్పత్తి సాధనాలుగా చూస్తున్నారు. గాలి లో ఉండే ఆక్సిజన్, కార్బండైయాక్సైడ్, నత్రజని మధ్య సమతుల్యత దెబ్బతింటుంది. అపరిమితంగా పెరిగి పోతున్న ఫ్యాక్టరి గొట్టాలు వాయువులను విషపూరితం చేస్తున్నాయి. కొన్ని ఫ్యాక్టరీలు వదిలిన వ్యర్థపదార్థాల తో నదులు కలుషితమౌతున్నాయి రసాయన ఎరువులు భూసారాన్ని హరించి పురుగులు చావడం లేదుకాని ఆ పంటను తిన్న మనుషులు అనారోగ్యానికి గురి అగుచున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వాహణాల కాలుష్యం రోజు రోజుకు ఎక్కువైపోతుంది. ప్లాస్టిక్ వినియోగం ఎక్కువై పోయి భూమిలో వ్యర్థాలు ఎక్కువై అడవులు నరకడం వల్ల పర్యావరణానికి తీరని నష్టం జరుగుతుంది. ఓజోన్ పొర తరగుదల జరిగి మానవాలికి తీవ్ర అనారోగ్యం జరిగే ప్రమాదం ఉంది. అందువల్ల ఇటువంటి పరిణామాలను జరగకుండా వాతావరణాన్ని కాపాడుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ప్రస్తుతం మానవుడు జీవన పరిస్థితులను, పర్యావరణ ప్రక్రియలను ఉల్లంఘిస్తుండటం వల్ల మన జీవన శైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. అనేక రోగాలకు దారితీస్తున్నాయి. కావున ప్రకృతిలో అన్ని సమతుల్యతలను మనిషి పాటించాలి. లేకపోతే సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రకృతిని మనం సంరక్షితే అది మనల్ని కాపాడుతుందని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన వెలాసిటి విద్యార్థిని








**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:**
జేఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాలలో వెలాసిటి కళాశాల విద్యార్థిని పగిడాల కీర్తి 3225వ ర్యాంకు ( కేటగిరి) సాధించి కళాశాల కీర్తిని జాతీయ స్థాయిలో నిలిపారు. కళాశాల స్థాపించిన అతి తక్కువ కాలంలోనే ప్రణాళిక బద్ధమైన మరియు క్రమశిక్షణతో కూడుకున్న శిక్షణను విద్యార్థులకు అందించటం వలన ఇంత గొప్ప ఫలితాలను సాధించటం సాధ్యమైందని కళాశాల కరస్పాండెంట్ కే. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ కె. మాధవీ లత మాట్లాడుతూ ఇంతటి గొప్ప ఫలితాలను సాధించడానికి కారకులైన కళాశాల అధ్యాపక సిబ్బందిని అభినందించారు. విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ లో సాధారణ మార్కులు సాధించిన తన కుమార్తెకు వెలాసిటి కళాశాల యాజమాన్యం ప్రణాళిక బద్ధమైన షెడ్యూల్ తో కూడిన విద్యను బోధించడం వలన జాతీయస్థాయిలో ర్యాంకు సాధించడం సాధ్యమైందని వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అభినందన సభలో అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి కేసులో కీలక మలుపు


## సిట్ ముందుకు వైవీ సుబ్బారెడ్డి పీఏ

తిరుపతి, **జూన్ 4 ఆంధ్ర ప్రగతి:**
కల్తీ నెయ్యి కేసులో ఎట్టకేలకు అసలు డొంక కదులుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో నాలుగేళ్ల పాటు టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు అప్పన్నను సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ క్రమంలో టీటీడీలో ఇదివరకూ కీలకంగా వ్యవహరించిన ఇద్దరు ముఖ్యులకు నోటీసులు జారీ చేయనున్నట్టు సమాచారం. అప్పన్న వద్ద కీలక సమాచారం ఉందని భావించిన సిట్ అధికారులు విచారణకు హాజరు కావాలని ఇటీవల నోటీసు జారీ చేశారు. దీంతో మంగళవారం సాయంత్రం తిరుపతిలోని సిట్ కార్యాలయంలో అధికారుల ఎదుట ఆయన హాజరయ్యారు. టీటీడీకి నెయ్యి సరఫరా వ్యవహారంలో తెర వెనుక ఏమి జరిగింది? ఎలాంటి ఒప్పందాలు జరిగాయి? ఎవరికి ఏ ప్రయోజనాలు కలిగాయి? అన్న సమాచారం రాబట్టేందుకు అధికారులు ఆయన్ను ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. సీబీఐకి చెందిన ముగ్గురు డీఎస్పీలు, రాష్ట్ర పోలీసు శాఖకు చెందిన ఒక డీఎస్పీ.. మొత్తం నలుగురు డీఎస్పీల బృందం విచారిస్తోంది. అధికారుల ప్రశ్నలు, అప్పన్న ఇచ్చే సమాధానాలను వీడియో, ఆడియోలతో రికార్డు చేస్తున్నట్టు సమాచారం. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సిట్ ఇప్పటి దాకా జరిపిన దర్యాప్తు అంతా నెయ్యి తయారైన డెయిరీలు, సరఫరా చేసిన డెయిరీలు, వాటి ప్రతినిధులు, వారి సిబ్బంది, సహకరించిన వారి చుట్టూనే తిరిగింది. ఇప్పటి వరకూ అరెస్టయిన ఎనిమిది మందిలో ఆరుగురు డెయిరీలకు సంబంధించిన వ్యక్తులు కాగా.. మిగిలిన ఇద్దరూ టీటీడీ ఉద్యోగులు. గతేడాది నవంబరు 22న సిట్ దర్యాప్తు ప్రారంభించినప్పటి నుంచి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో డెయిరీలు, టీటీడీ ఉద్యోగులను మినహా టీటీడీ పాలకవర్గానికి సంబంధించిన కీలక వ్యక్తులపై దృష్టి పెట్టినట్టు కనిపించలేదు. దర్యాప్తు మొదలైన ఆరు నెలల తర్వాత ఇప్పుడు ఏకంగా టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడికి నోటీసు జారీ చేసి విచారణకు రప్పించారు.మాజీ సీఎం జగన్‌కు చిన్నాన్న కావడంతో టీటీడీ చైర్మన్‌గా నాలుగేళ్ల పాటు వైవీ సుబ్బారెడ్డి తిరుగులేని అధికారం చెలాయించారు. ఆయనకు మొత్తం ఐదుగురు వ్యక్తిగత సహాయకులు ఉన్నట్టు సమాచారం. వారిలో అప్పన్న కీలక వ్యక్తి అని సిట్ గుర్తించింది. వైవీ సుబ్బారెడ్డికి సంబంధించిన అతి ముఖ్యమైన వ్యవహారాలన్నింటినీ ఈయనే చక్కబెట్టేవారని సమాచారం. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే అప్పన్నకు ఢిల్లీలో కూడా పలువురు ప్రముఖులు, కీలక వ్యక్తులతో విస్తృత పరిచయాలు ఉన్నాయని తెలిసింది. ప్రస్తుతం అప్పన్నను విచారిస్తున్న సిట్ అధికారులు.. ఈ క్రమంలో సేకరిస్తున్న సమాచారం ఆధారంగా టీటీడీలో ఇదివరకూ కీలకంగా వ్యవహరించిన ఇద్దరు ముఖ్యులకు నోటీసులు జారీ చేయనున్నట్టు సమాచారం.

### పాకిస్థాన్ కు ఏడీబీ రూ.6,800 కోట్ల సాయం...

# భారత్ తీవ్ర అభ్యంతరం

**జూన్ 4 ఆంధ్ర ప్రగతి:**




అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థ గత నెలలో పాకిస్థాన్‌కు భారీ ఆర్థిక ప్యాకేజీని విడుదల చేసిన నేపథ్యంలో, తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) కూడా సుమారు 800 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ. 6,800 కోట్లు) ఆర్థిక సహాయాన్ని ఆమోదించడంపై భారతదేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పొరుగు దేశానికి అందుతున్న ఈ నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలకు, సైనిక వ్యయాలకు మళ్లిస్తున్నారని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.గత నెలలోనే ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్ ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,500 కోట్లు) ప్యాకేజీని అందుకుంది. ఆ సమయంలో కూడా భారత్ తన అభ్యంతరాలను స్పష్టంగా తెలియజేసింది. ఇప్పుడు ఏడీబీ కూడా పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావడంపై భారత్ మరోసారి గళం విప్పింది.భారతదేశం వాదన ప్రకారం, పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ ప్రమాదకరమైన రీతిలో బలహీనపడుతోంది. 2018లో పాకిస్థాన్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో పన్నుల ద్వారా వచ్చే ఆదాయం 13 శాతంగా ఉండగా, 2023 నాటికి అది కేవలం 9.2 శాతానికి గణనీయంగా పడిపోయిందని భారత్ గుర్తు చేసింది. ఇదే సమయంలో పాకిస్థాన్ తన రక్షణ వ్యయాన్ని పెంచుకుంటూ పోతోందని, ఇది ఆ దేశ ఆర్థిక దుర్బలత్వానికి అద్దం పడుతోందని పేర్కొంది.ఇలాంటి పరిస్థితుల్లో ఐఎంఎఫ్, ఏడీబీ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి పొందుతున్న నిధులను పాకిస్థాన్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా, సైనిక అవసరాలకు, ఉగ్రవాద కార్యకలాపాలకు మళ్లిస్తోందని భారత్ ఆరోపించింది. ఈ నిధుల దుర్వినియోగం జరుగుతోందన్న తమ ఆందోళనలను భారత్ అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యక్తం చేస్తూనే ఉంది. తాజా ఏడీబీ నిర్ణయంతో మరోసారి ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

# ఏడాదిగా వెన్నుపోటు నడుస్తోంది

### ఇచ్చిన హామీలను అమలు చేయని కూటమి

### మాజీమంత్రి విడుదల రజని విమర్శలు



గుంటూరు, **జూన్ 4 ఆంధ్ర ప్రగతి:**:ఏడాది పాలనలో ఏమీ చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు- పొడుస్తోందని మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వంను వదిలి పెట్టమని, జనాలకు వైసీపీ పార్టీ అండగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చారని.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం పలు పథకాలను తుంగలో తొక్కిందని మాజీ మంత్రి విడదల రజిని పేరొన్నారు. వెన్నుపోటుదినం కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు విడదల రజిని మాట్లాడుతూ... 'వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వృద్ధులు, వితంతువులకు గ్రామాల్లో ఇచ్చే పెన్షన్లను నిలిపివేశారు. తల్లికి వందనం ఊసే లేదు. కూటమి ప్రభుత్వం పలు పథకాలను తుంగలో తొక్కింది. రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తున్నారు. ఈ ఏడాది కాలంగా వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ విధానాలపై వైసీపీ పోరాటం కొనసాగుతుంది' అని అన్నారు. ధర్మవరంలో వైసీపీ వెన్నుపోట దినోత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... ఏడాది కాలంలో అన్నీ హామీలు నెరవేర్చిన ప్రభుత్వం ఇది అంటూ వ్యంగంగా కామెంట్స్ చేశారు. 'తల్లికి వందనం, అన్నదాత సుఖీభవా, నిరుద్యోగ భృతి, అన్నీ అందుతున్నాయి. మహిళలు ప్రతి రోజు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఇది చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రకటనలు. చంద్రబాబు ప్రతి నెల ఒకటోతేది ఒక టెలీ సీరియల్ ను చూపిస్తారు. ఇంకా ఎన్ని రోజులు ఇలా మోసాలు చేస్తారు. పవన్ కళ్యాణ్ సొంత సినిమా కూడా ఆడించుకోలేపోతున్నాడు. ఆ రోజు మెగాస్టార్ చిరంజీవిని వైఎస్ జగన్ అవమానించారని ప్రచారం చేశారు. ఇది సరికాదు' అని కేతిరెడ్డి అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

గురువారం 5 జూన్ 2025

# ప్రీక్వార్టర్స్‌లో గాయత్రి జోడీ




జకార్తా: ఇండోనేసియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ జోడీ ప్రీ క్వార్టర్స్‌లో ప్రవేశించింది. బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో గాయత్రి జంట 21-14, 22-20తో పొలినా-కాంటెమిర్ (ఉక్రెయిన్) ద్వయంపై గెలిచింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీష-ఆద్య జోడీ 15-21, 21-16, 21-17తో యి హాంగ్ వీ-నికోల్ గొంజాలెస్ చాన్ (తైపీ) జంటపై నెగ్గింది.

# వైల్డ్‌కార్డ్ సంచలనం

## క్వార్టర్స్‌లో ఆండ్రీవాకు బోయిసన్ షాక్ ఫ్రెంచ్ ఓపెన్ సెమీసకు అల్కారజ్, సినర్

పారిస్: క్లే కోర్టు గ్రాండ్‌స్లామ్‌లో స్థానిక క్రీడాకారిణి లోయిస్ బోయిసన్ సంచలన ప్రదర్శన కనబరచింది. వైల్డ్‌కార్డ్‌తో టోర్నీలో ఆడుతున్న ఈ ఫ్రెంచ్ భామ క్వార్టర్‌ఫైనల్లో అదరగొట్టింది. బుధవారం జరిగిన సింగిల్స్ పోరులో ప్రపంచ 361 ర్యాంకరైన బోయిసన్ 7-6(6), 6-3తో ఆరోసీడ్ మిర్రా ఆండ్రీవా (రష్యా)ను కంగుతినిపించింది. 1989లో మోనికా సెలెస్, జెన్నిఫర్ కాప్రియాటి తర్వాత తన ఆరంభ గ్రాండ్‌స్లామ్ ఈవెంట్‌లో సెమీస్ చేరిన తొలి క్రీడాకారిణిగా 22 ఏళ్ల బోయిసన్ రికార్డు సృష్టించింది. అంతేకాదు.. 1999లో అమేలీ మౌరెస్మో (వింబుల్డన్‌లో) తర్వాత గ్రాండ్‌స్లామ్‌లో సెమీస్ చేరిన పిన్నవయసు ఫ్రెంచ్ క్రీడాకారిణిగానూ ఘనత వహించింది. గురువారం జరిగే సెమీఫైనల్లో రెండోసీడ్ కొకొ గాఫ్ (అమెరికా)తో బోయిసన్ అమీతుమీ తేల్చుకోనుంది. మరో క్వార్టర్‌ఫైనల్లో గాఫ్ 6-7 (8), 6-4, 6-1తో తన దేశానికే చెందిన ఏడో సీడ్ మాడిసన్ కీస్‌ను ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్ జానిక్ సినర్, రెండో సీడ్ కార్లోస్ అల్కారజ్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. క్వార్టర్స్‌లో సినర్ 6-1, 7-5, 6-0తో అలెగ్జాండర్ బబ్లిక్ (కజకిస్థాన్)పై, అల్కారజ్ 6-0, 6-1, 6-4తో 12వ సీడ్ టామీ పాల్ (అమెరికా)పై అలవోకగా గెలుపొందారు.



# తొక్కిసలాట, మరణాల తర్వాతా వేడుకలా..

## ఆర్‌సీబీపై విమర్శల వెల్లువ -ప్రణాళికా లోపంవల్లే బీసీసీఐ కార్యదర్శి సైకియా

బెంగళూరు : చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో పలువురు ఫ్యాన్స్ ప్రాణాలు కోల్పోయి, భారీ సంఖ్యలో గాయపడినా సంబరాలలో పాల్గొన్నదంటూ ఆర్‌సీబీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ పక్క అభిమానులు చనిపోయినా మరో పక్క సన్మానం కొనసాగడమా..అని నెటిజన్లు ధ్వజమెత్తుతున్నారు. 'ఒక పరేడ్. తెలివిహీనులు, పెను విషాదం, బారికేడ్లు లేకుండా, ప్రణాళిక లేకుండా ఇంత భారీ స్థాయిలో వేడుక నిర్వహించడమా? మూరు?లు మాత్రమే ఇలా చేస్తారు. పాలనా యంత్రాంగం మెదడు మొద్దుబారిపోయిందా' అని ఓ నెటిజన్ దుయ్యబట్టాడు. 'మృతదేహాలు అలా పడి ఉన్నా విజయోత్సవం కొనసాగడం దిగ్భ్రాంతికరం. ఉత్త పుణ్యానికి యువ కన్నడిగులు ప్రాణాలు కోల్పోయారు. అంత అమానవీయంగా ఎలా వ్యవహరించారు? అంత ఉదాసీనంగా ఎలా ఉండిపోయారు ? ఇది క్షమించరానిది. బాధ్యులను నేరస్తులుగా పరిగణించాలి' అని మరో యూజర్ ఏకి పారేశాడు. తొక్కిసలాట నేపథ్యంలో భద్రతా కారణాలు చూపుతూ విధాన సౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ పరేడ్‌ను కర్ణాటక ప్రభుత్వం రద్దు చేసింది.

ప్రణాళికా లోపంవల్లే చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట చోటుచేసుకుందని బీసీసీఐ పేర్కొంది. 'ఈ సంఘటన చాలా దురదృష్టకరం. క్రికెట్‌కున్న పాపులారిటీలో ఇది



ప్రతికూల కోణం. క్రికెటర్లపట్ల ప్రజలకు ఎంతో క్రేజ్ ఉంది. అందువల్ల ఈ కార్యక్రమాన్ని మెరుగైన ప్రణాళికతో నిర్వహించాల్సింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని బీసీసీఐ కార్యదర్శి దేవజీత్ సైకియా పేర్కొన్నాడు. 'ఈస్థాయిలో విజయోత్సవాలను నిర్వహిస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు, భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలి. ఎక్కడో కొన్ని లోపాలు జరిగాయి. అద్భుతంగా జరిగిన ఐపీఎల్‌కు ఇది విషాద ముగింపు' అని అతడు వ్యాఖ్యానించాడు. ఈ సందర్భంగా..గత ఏడాది టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమిండియాకు ముంబైలో చక్కగా నిర్వహించిన విజయోత్సవాన్ని సైకియా గుర్తు చేశాడు. 'గతంలోనూ ఐపీఎల్ విజయోత్సవాలు జరిగాయి. గత ఏడాది కోల్‌కతా నైట్‌రైడర్స్ కప్ గెలిచినప్పుడు కోల్‌కతాలో సంబరాలు సాఫీగా నిర్వహించారు' అని అన్నాడు.


### అంతా గందరగోళం..

బెంగళూరు: కోహ్లీకి ఉన్న అభిమాన గణాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కర్ణాటక క్రికెట్ సంఘం తక్కువగా అంచనా వేయడం ఈ తొక్కిసలాటకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. అంచనాలకు అందని రీతిలో దేశ వ్యాప్తంగా విరాట్‌కు ఫ్యాన్స్ ఉన్న విషయం అందరికీ తెలిసిందే.

ప్రేక్షకుల హాజరుపై అంచనా లేకపోవడం: సన్మాన సభకు ఎంత మంది అభిమానులు వస్తారనే విషయంలో అంచనాలే లేకపోవడానికి తోడు ప్రణాళికా లోపం స్పష్టంగా కనిపించింది. స్టేడియం సామర్థ్యం 35వేలు కాగా..రెండు నుంచి మూడు లక్షల మంది ఫ్యాన్స్ పోటెత్తారు.కార్యక్రమ వివరాలపై గందరగోళం: చివరి నిమిషందాకా విజయోత్సవ ర్యాలీ రద్దు గురించి తెలియకపోడంతో అభిమానులు గందరగోళానికి లోనయ్యారు. పరేడ్‌లో ఓపెన్ టాప్ వాహనంలో క్రికెటర్లు స్టేడియంలోకి రావాల్సి ఉంది. కానీ అది రద్దు కావడంతో ఆటగాళ్లు బస్సులో వచ్చారు. దాంతో వారిని చూడాలనే ఆత్రుతతో స్టేడియంలోకి అభిమానులు ఒక్కసారిగా చొచ్చుకు వచ్చారు. దీంతో గేట్లు విరిగిపోయాయి.

డ్రెయిన్ కూలి: పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్ ఒక్కసారిగా స్టేడియంలోకి ప్రవేశించడంతో డ్రెయినేజీపై ఉన్న శ్లాబ్ కూలిపోయింది. దాంతో అభిమానులంతా భయాందోళనకు లోనయ్యారు. పైగా ఫ్యాన్స్ చెట్లు, స్టేడియం గేట్లు ఎక్కడంతో గందరగోళం మరింత పెరిగింది. కొద్ది సంఖ్యలో ఉన్న పోలీసులు అభిమానులను నియంత్రించలేక పోయారు.

# పటిదార్‌కు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన విరాట్ కోహ్లీ!



17 ఏళ్ల నిరీక్షణ తర్వాత.. ఫైనల్‌గా 18వ సీజన్‌లో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలిచింది. ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత ఆర్సీబీ ఆటగాళ్లు ముఖ్యంగా విరాట్ కోహ్లీ తీవ్ర భావోద్వేగాలకు గురయ్యారు. కోహ్లీ అయితే చివరి ఓవర్‌లో కన్నీళ్లు పెట్టుకున్నాడు. 18 ఏళ్లుకే అదే టీమ్‌కు ఆడుతూ.. 17 ఏళ్లుగా ట్రోఫీ లేదనే విమర్శలు ఎదుర్కొంటూ కూడా ఆర్సీబీలోనే కొనసాగి.. ఇప్పుడు 18వ ఎడిషన్‌లో ట్రోఫీ గెలవడంతో కోహ్లీ చాలా ఎమోషనల్ అయ్యాడు.ఆర్సీబీకి కోహ్లీనే చాలా కాలం కెప్టెన్‌గా ఉన్నాడు, అతనితో పాటు చాలా మంది ఆర్సీబీకి కెప్టెన్సీ చేశారు. కానీ, ఏ ఒక్కరు కూడా ఆర్సీబీకి కప్పు అందించలేకపోయారు. కానీ, ఒక్కడు ఒకే ఒక్కడు.. యంగ్ కెప్టెనగా వచ్చి, కెప్టెన్సీ చేసిన తొలి సీజన్‌లోనే జట్టును అద్భుతంగా నడిపించి.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ ట్రోఫీని అందించాడు. ఆర్సీబీ సాధించిన ఈ విజయంలో కెప్టెన్ రజత్ పటిదార్ కీలక పాత్ర పోషించాడు. అందుకే ఆ జట్టుకు పెద్ద దిక్కైన విరాట్ కోహ్లీ.. తన కలను నిజం చేసిన తన కెప్టెన్‌కు ఒక అరుదైన బహుమతిని ఇచ్చాడు. తన బ్యాట్‌ను తానే స్వయంగా రజత్‌కు ఇచ్చాడు. ఇప్పటి వరకు ఎవరైనా అడిగితేనే తన బ్యాట్‌ను ఇచ్చిన కోహ్లీ.. తొలిసారి తానే స్వయంగా పటిదార్‌కు తన బ్యాట్‌ను గిఫ్ట్‌గా ఇచ్చాడు. కోహ్లీ ఇచ్చిన సర్‌ప్రైజ్ గిఫ్ట్‌కు రజత్ ఫిదా అయిపోయాడు. కోహ్లీ బ్యాట్‌ను ముద్దాడుతూ.. తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఆర్సీబీ సెలబ్రేషన్స్‌తో నిండిపోయింది. ఇప్పుడు అందులో కోహ్లీ రజత్‌కు బ్యా గిఫ్ట్‌కు ఇచ్చిన వీడియో కూడా చేరిపోయింది.

# చరిత్ర సృష్టించిన కృనాల్ పాండ్యా!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఫైనల్స్‌లో రెండు సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఏకైక ప్లేయర్‌గా నిలిచాడు. మరే ఆటగాడు ఈ ఫీట్ సాధించలేదు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించింది. ఈ కీలక ఫైనల్లో కృనాల్ పాండ్యా (2/17) అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కృనాల్ పాండ్యాకు ఇది నాలుగో ఐపీఎల్ టైటిల్. గతంలో అతను ముంబై ఇండియన్స్ తరఫున మూడు టైటిల్స్ అందుకున్నాడు. 2017, 2019 సీజన్లతో పాటు 2020 సీజన్లలో ముంబై తరఫున కృనాల్ పాండ్యా టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2017 ఫైనల్లో కృనాల్ పాండ్యా(38 బంతుల్లో 47) అసాధారణ బ్యాటింగ్‌తో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే ఆటగాడు కూడా రెండు ఫైనల్స్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోలేదు.



# అగ్రస్థానంలో హంపి

స్టావంజర్ (నార్వే): కోనేరు హంపి ఎనిమిదో రౌండ్‌లో విజయం సాధించి నార్వే చెస్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. 8వ రౌండ్‌లో సరసాడాట్ ఖాడెమ్ అల్ షరీఫ్ (ఇరాన్)పై నెగ్గిన హంపి.. ప్రస్తుతం 13.5 పాయింట్లతో ప్రథమ స్థానానికి చేరుకుంది. వెన్‌జున్ (చైనా)ను ఓడించిన వైశాలి 9.5 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచింది. పురుషుల్లో కరువానా (అమెరికా)కు చెక్ చెప్పిన అర్జున్ 10.5 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. కార్ల్‌సన్‌పై వీ యి (చైనా) గెలిచాడు. గుకేష్, నకమురా చేతిలో ఓడాడు. కురవానా (12.5) టాప్‌లో, కార్ల్‌సన్ (12) ద్వితీయ స్థానంలో, నకముర, గుకేష్ చెరో 11.5 పాయింట్లతో 3, 4స్థానాల్లో కొనసాగుతున్నారు.

# నిశ్చితార్థం చేసుకున్న కుల్దీప్ యాదవ్

టీమ్ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ త్వరలో ఓ ఇంటివాడు కానున్నాడు. బుధవారం తన చిన్ననాటి మిత్రురాలు వన్షికతో కుల్దీప్ ఎంగేజ్మెంట్ జరిగింది. లఖ్?నవూలోని ఓ ప్రైవేట్ హెూటల్?లో ఈ ఈవెంట్ జరిగింది. కుటుంబ సభ్యులు, అతికొద్ది మంది సన్నిహితుల సమక్షంలో ఉంగరాలు మార్చుకున్నారు.కాగా, ఈ వేడుకకు ఆల్?రౌండర్ రింకూ సింగ్ కూడా హాజరయ్యాడు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. అతడికి క్రికెటర్లు, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ శు భాకాంక్షలు తెలుపుతున్నారు. కాన్పూర్?కు చెందిన వన్షిక, కుల్దీప్?కు చిన్నానాటి మిత్రురాలు అని తెలిసింది. ఈమె గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

### నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్



అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు- నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు- ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.

# గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి



ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు- సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు- దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు- మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు- జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

# దేవిక అండ్ దానీ ఫ్యామిలీ వెబ్ సీరిస్ పవర్‌పుల్ రోల్‌లో రీతూవర్మ



టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెజిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ- వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు-న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు- పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.

# సిద్దూ జొన్నలగడ్డ పెద్ద మనసు

### పారితోషికంలో సగం రిటర్న్



సిద్దు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు- కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్దు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు-కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్దు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్దు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్దు లాంటి నటు-లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్దు జొన్నలగడ్డను కేవలం ఒక నటు-డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.

# అందానికి నిర్వచనం ఆషికా రంగనాథ్!



తెలుగు తెరపైకి చాలామంది అందమైన కథానాయికలు వచ్చారు .. అలరించారు. అందం విషయంలో .. ఆకర్షణ విషయంలో ఒకరితో ఒకరిని పోల్చలేం. విశాలమైన కళ్లతో ఒకరు .. చక్కని చిరునవ్వుతో మరొకరు .. ఆకర్షణీయమైన రూపంతో ఇంకొకరు .. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విశేషంతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ వచ్చారు. అలా నాజూకుదనం వైపు నుంచి ఆకట్టుకున్న కథానాయికగా ఆషికా రంగనాథ్ కనిపిస్తుంది.'అమిగోస్' సినిమాతో ఆషికా రంగనాథ్ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. పాలరాతి శిల్పం లాంటి ఈ బ్యూటీని చూసిన మరుక్షణమే కుర్రాళ్లంతా ఆమె అభిమానులుగా మారిపోయారు. అందానికి నిర్వచనం ఆమెనే అని ఫిక్స్ అయ్యారు. 'నా సామిరంగ' సినిమాతో ఆమెకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. 'విశ్వంభర'లో ఆమె పాత్ర ఎలా ఉండనుందా? ఆమె ఎలా కనిపించనుందా? అనే ఒక కుతూహలంతో వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె రవితేజ సరసన మెరవనున్నట్టుగా ఒక టాక్ వినిపిస్తోంది.రవితేజ - కిశోర్ తిరుమల కాంబినేషన్లో ఒక సినిమా రూపొందనుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకి సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సినిమాలో ఇద్దరు కథానాయికల అవసరం ఉందట. అందువలన ఆషికా రంగనాథ్ .. కేతిక శర్మలను ఎంపిక చేసినట్టుగా చెబుతున్నారు. ఈ సినిమాకి 'అనార్కలి' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారట. ఈ సినిమాతో మరో పెద్ద ప్రాజెక్టు ఆషికా ఖాతాలో చేరిపోయినట్టే

# ఇంకెప్పుడూ ఇలా మాట్లాడను

### : నటుడు రాజేంద్రప్రసాద్

ఒకటి రెండు రోజులుగా అటు ఇండస్ట్రీలోను .. ఇటు బయట కూడా రాజేంద్రప్రసాద్ గురించిన చర్చ నడుస్తోంది. మొన్న జరిగిన ఒక ఈవెంట్ లో రాజేంద్రప్రసాద్ మాట్లాడిన తీరే అందుకు కారణం. ఆ ఈవెంటులో ఆయన ఒక వైపున రోజాపై .. మరో వైపున మురళీ మోహన్ పై .. ఇంకొక వైపున అలీపై నోరుపారేసుకోవడమే అందుకు కారణం.ఈ విషయంపై అలీ సున్నితంగానే స్పందించినా, చాలామంది రాజేంద్రప్రసాద్ తీరును తప్పుబట్టారు. ఇటీవల కాలంలో రాజేంద్ర ప్రసాద్ ఇలా నోరు పారేసుకోవడం ఎక్కువైపోయిందంటూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సుమన్ టీవీతో మాట్లాడారు."నా మాట తీరును 'అలీ' సీరియస్ గా తీసుకోలేదు .. ఈ విషయాన్ని పెద్దది చేయవద్దని అతను చెప్పాడు కూడా. కానీ ఎవరో ఏదో ఉద్దేశంతో ఈ విషయాన్ని పెద్దది చేయాలనుకుంటే దానికి మనం చేయగలిగింది కూడా ఏమీ లేదు. ఇక్కడ మేమంతా ఒకరికొకరం ఎంతో ప్రేమతో ఉంటాము. ఆ మాత్రం సెంటిమెంట్స్ లేకపోతే మేము కలిసి ఇంతదూరం ప్రయాణం చేసే వాళ్లం కాదు గదా. అలీ మళ్లీ నాకు కాల్ చేసి .. జరిగింది మరిచిపొమ్మని చెప్పాడు. ఏదేమైనా జరిగినదానికి నేను చాలా హర్ట్ అయ్యాను" అని అన్నారు. "జీవితంలో ఇంకెప్పుడూ కూడా ఎవరినీ 'నువ్వు' అని సంభోదించను. ఇకపై ఎవరినైనా 'మీరు' అనే పిలుస్తాను. అలా పిలవడం నేను ఎన్టీఆర్ గారి దగ్గరే నేర్చుకున్నాను. నేను మాట ఇస్తున్నాను .. ఈ క్షణం నుంచి నా చివరి శ్వాస వరకూ అందరినీ 'మీరు' అనే పిలుస్తాను. అందరికీ మర్యాద ఇచ్చే మాట్లాడతాను" అని అన్నారు.



# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.

